01ATP29F_01ATP29F.qxd 29-05-2024 PM 10:27 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 30 మే 2024 పేజీలు : 04

కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధం

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, మే 29 ప్రభాతవార్త

న్యూ ఢిల్లీలోని నిర్వచన్ సదన్ నుండి బుధవారం సార్వత్రిక ఎన్నికలు-2024 కౌంటింగ్ సన్నద్ధతపై అన్ని నియోజకవర్గాల ఆర్ఒలు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు కమీషనర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమీషనర్ నితీష్వ్యాస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతిభద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారిగా ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లను తీసుకున్న చర్యలపై డిప్యూటి ఎలక్షన్ కమీషనర్ సమీక్షించారు. అనంతపురంన కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి గౌతమిశాలి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూపల్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 4వతేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టామని, కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా వున్నామని పేర్కొన్నారు. నగరంలోని జెఎన్‌టియులో మెయిన్ బిల్డింగ్, అడ్మిన్ బిల్డింగ్, ఈసిఈ భవనాల్లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లపై అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి పూర్తిగా తెలియచేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో బ్యారీకేడింగ్ పూర్తి చేశామని, సిసి టివిల ఏర్పాటు, ఫైర్ సేఫ్టీ, వాటర్‌ప్రూఫింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 21 మంది అభ్యర్థులు పోటీలో వున్నారని, కౌంటింగ్ ప్రక్రియను 4 గంటల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌంటింగ్ విజయవంతంగా నిర్వహించేందుకు సెక్టోరియల్ అధికారుల నియామకం, సిసి టివిల ఏర్పాటు, 133, 144 సెక్షన్లను అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బంధీగా నిర్వహించేందుకు అన్ని విధాలా సన్నద్ధంగా వున్నామని పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి గౌతమిశాలి మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో ఎలాంటి హింస జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొబైల్ పికెట్స్, మొబైల్ పార్టీలను, నైట్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామని, గొడవలు చేసేవారిని, రౌడీషీటర్లను గుర్తించి బైండోవర్ చేశామన్నారు. తాడిపత్రి పట్టణంలో 7 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని 144 సెక్షన్ అమలు చేస్తున్నామని ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా వున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ 149-ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 263 పోలింగ్ కేంద్రాలు వున్నాయని, పార్లమెంట్ నియోజకవర్గం కౌంటింగ్ ప్రక్రియ కోసం 14 టేబుల్స్ ఏర్పాటు చేశామని, 19 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహిస్తామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ ప్రక్రియ కోసం 19 టేబుల్స్ ఏర్పాటు చేశామని, 15 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టామని, కౌంటింగ్‌ను సజావుగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, కరుణకుమారి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఒ రమేష్‌రెడ్డి, ఎస్ఐపి డిఐఒ రవిశంకర్, నోడల్ అధికారులు ప్రభాకర్‌రావు, గురుస్వామిశెట్టి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రక్త నిలువ కేంద్రం ప్రారంభమెప్పుడో..?!

- పరికరాలన్నీ వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా పట్టించుకునే నాధుడే కరువు

- రెగ్యూలర్ డాక్టర్, ల్యాబ్ టెక్నీషియన్, సిబ్బందిని కేటాయించని దుస్థితి

రక్త నిలువ కేంద్రం గదికి తాళంవేసివున్న దృశ్యం

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో అత్యాధునిక వసతులతో ఏర్పాటైన రక్త నిలువ కేంద్రం ప్రారంభానికి నోచుకోవడంలేదు. దాదాపు రెండేళ్ళ క్రితం ఇక్కడికి లక్షలాది రూపాయలు విలువచేసే పరికరాలు సరఫరాగా ఆసుప త్రి సెకెండ్ ఫ్లోర్‌లో ప్రత్యేక గదిని కేటాయించి వాటిని భద్రపరిచారు. అయితే ఇప్పటి వరకు రక్త నిలువ కేంద్రాన్ని ప్రారంభించడానికి మాత్రం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది, రక్త నిలువ కేంద్రానికి ప్రత్యేకంగా డాక్టర్, టెక్నిషియన్, ల్యాబ్ టెక్నిషియన్‌ను నియమించాల్సి ఉండగా ఎలాంటి నియామకాలు చేపట్టకుండా జిల్లా అధికారులు గతంలో ఇక్కడ ఆసుపత్రికి చెందిన నియోనేటల్ బార్న్ యూనిట్ ఇంచార్జ్ వైద్యుడిగా ఉన్న డాక్టర్ మహేష్‌కు రక్త నిలువ కేంద్రం నిర్వహణపై శిక్షణ ఇచ్చి బాధ్యతలు అప్పగించారు. కొత్తగా టెక్నిషియన్‌ను సైతం నియమించకుండా స్థానిక టెక్నీషియనే ఆ బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు. ఈక్రమంలో రక్త నిలువ కేంద్రం ఇంచార్జ్ వైద్యుడినే కణేకల్లు ఆసుపత్రికి డెప్యూటేషన్‌పై పంపడం ఆ తరువాత ఆయన రెగ్యూలర్ పోస్టు రావడంతో మరొక ఆసుపత్రికి వెళ్లిపోవడం జరిగిపోయింది. దీంతో అసలు ఇక్కడ రక్త నిలువ కేంద్రం ఇప్పట్లో ప్రారంభిస్తారా లేక వదిలేస్తారా అన్నదానిపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఇప్పటి వరకు ఆసుపత్రిలో రక్త నిలువ కేంద్రం లేనికారణంగా అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాద బాధి తులు, గర్భవతులు, ఇతరత్రా రోగులకు రక్తం ఎక్కించాల్సి వస్తే తప్పనిసరి పరిస్థితుల్లో వారిని జిల్లా కేంద్రం అనంత పురం లేదా గుంతకల్లుకు తరలించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ సమస్యలు తొలగిపోయి అన్నిరకాల పరీక్షలు నిర్వహించిన రక్తాన్ని జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు నుండి ఇక్కడికి తెప్పించుకొని నిలువ చేసుకునే వీలు కలుగనుందని అందరూ హర్షం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఇప్పటి వరకు రక్త నిలువ కేం ద్రం ప్రారంభించడంపై అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతి నిధులు దృష్టి కేంద్రీకరించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

వైద్యాధికారి వివరణ:

ఈ విషయమై ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజీను 'ప్రభాతవార్త' వివరణ కోరగా బ్లడ్ స్టోరేజ్ సెంటర్ లైసెన్సును రెన్యూవల్ కోసం ప్రతిపాదనలు పంపామని రాగానే ప్రారంభిస్తామన్నారు. బ్లడ్ స్టోరేజీ కేంద్రానికి ప్రత్యేకించి వైద్యుడి నియామకం జరుకలేదని ఆసుపత్రిలో ఇప్పుడున్న డాక్టర్లలో ఒకరికి బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు.

కౌంటింగ్ హాలులోకి ఇతరులకు ప్రవేశం లేదు

- 90 శాతం పనులు పూర్తి చేశాం - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి తదితర అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:

జూన్ 4వ తేది బుధవారం రోజున జరిగే ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో కౌటింగ్ సిబ్బంది, ఈసిఐ ద్వారా గుర్తించిన అధికారం పొందిన వ్యక్తులు, ఎన్నికల విధులకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, కౌటింగ్‌ఏజెంట్లను మాత్రమే అనుమతించడం జరుగుతుందని, ఇతరులను ఎట్టిపరిస్థితుల్లోను కౌటింగ్ హాలులోకి ప్రవేశ లేదని శ్రీసత్యసాయి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.అరుణ్‌బాబు స్పష్టం చేశారు. బుధవారం నూఢిలిల్లలోని నిర్వచన్ సదన్ నుండి 2024 సార్వత్రిక ఎన్నికల కౌటింగ్ సన్నద్ధతపై డిఇఓలు, సిపిలు, ఎస్‌పిలు తదితరులతో సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ ఆర్ఓ సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్య, కదిరి ఆర్ఓ వంశీకృష్ణ, పుట్టపర్తి ఆర్ఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్ఓ వెంకటశివసాయి రెడ్డి, ఆయా నియోజకవర్గాల సహాయ ఎన్నికల అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కౌటింగ్‌సిబ్బందికి శిక్షణా కార్యక్రమం పూర్తి చేయడంతో పాటు తొలి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని, నియోజకవర్గాల వ్యాప్తంగా గుర్తింపు కలర్ కోడ్ ఇచ్చామన్నారు. ఈవిఎం, పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విఎం ఓట్ల కోసం పిసి పరిధిలో 98 టేబుల్స్, 137 రౌండ్స్, ఎసిఎసి పరిదిలో 98 టేబుళ్ళు 137 రౌండ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంకు 14 టేబుళ్ళు, 21 రౌండ్లు అనంతపురంలోని జెఎన్‌టియు కౌండిగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూపురం సమీపంలోని హిందూపురం సమీపంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి అంతస్తులో సివిల్ ఇంజనీర్ బ్లాక్ నందు మడకశిర నియోజకవర్గంకు సంబంధించిన అసెంబ్లీ, పార్లమెంట్‌కు సంబంధించి కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్ నిర్వహచడంజరుగుతుంనా న్నరు. ఇఇఇ బ్లాక్ నందు పెనుకొండ నియోజకవర్గంకు సంబంధించి అసెంబ్లీ మరిఉపార్మఎంట్‌కు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. లేపాక్షిలోని నాయనపల్లి వద్ద క్రాస్ వద్ద చోళ సముద్రం వద్ద డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు పుట్టపర్తి, ధర్మవరం అసెంబ్లీ , పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ మొదటి అంతస్తులో పుట్టపర్తి, రెండవ అంతస్తులో ధర్మవరం నియోజకవర్గంకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. మడకశిర నియోజకవర్గం 14 టేబుళ్ళు 18 రౌండ్లు, హిందూపురం 14 టేబళ్ళు, 19 రౌండ్లు, పెనుకొండ, 14 టేబుళ్ళు 19 రౌండ్లు, పుట్టపర్తి 14 టేబుళ్ళు 18 రౌండ్లు, ధర్మవరం 14 టేబుళ్ళు 21 రౌండ్లు, కదిరి 14 టేబళ్లు 21 రౌండ్లు కౌంటింగ్ ప్రక్రియ చేపడతామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపు కోసం తగిన సిబ్బంది నియమించామని, సిసిటివి 24/7 నిఘా వ్యవస్థ ఏర్పాటుల చేసినట్లు కమాండ్ కంట్రోల్ రూం, మీడియా సెంటర్ ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. 140 సిసి కెమెరాలు, పోలీసుల ఆధ్వర్యంలో 7 సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి మాటాల్డఉతూ, కౌటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామని, ఆయా కౌంటింగ్ ఆవరణలో ఒక కిలో మీటరు పరిధిలో 144సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 101 గ్రామాలను సెన్సిటివ్‌గా గుర్తించడం జరిగిందన్నారు. హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి, నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కౌటింగ్ ప్రక్రియపై చేపట్టిన పనులను గుర్తించిన్యూఢిల్లీ ఎన్నికల అధికారులకు వివరించారు.

గెలిచేదెవరు...ఓడేదెవరు..!

- ఎన్నికల ఫలితాలపై ఎడతెగని ఉత్కంఠ - లెక్కలు, చర్చలతో ఫలితాలపై పందేలు

గెలుపుకు ఊపిరిలు..గ్రామీణ ఓటర్లు

తాడిపత్రి, మే29, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు జరిగి రోజులు గడిచిన కొద్దీ ఫలితాల కోసం ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఎక్కడ చూసినా చర్చలన్నీ గెలిచేదెవరు..ఓడేదెవరు అనే దానిపైనే సాగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసినా మాటలన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లోనైతే తీరికలేని సందేశాల యుద్ధం, సర్వేల నివేదికలు, చర్చలతోనే కాలాక్షేపం జరుగుతోంది. మరో వైపు నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపోటములు, మెజారిటీలపై పలువురు లెక్కకు మించి పందేలు కాస్తున్నారు. గెలుపుపై అధికార, ప్రతిపక్షనాయకులు ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్నికల అనంతరం లెక్కల్లో తలమునకలయ్యారు. ఫలితాలకు ఇంకా గడువు ఉండటంతో ఇరు పార్టీల్లోనూ తీవ్రమైన ఉత్కంఠ నెలకొంది. ఈ ఎన్నికలు ఆయా పార్టీల అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులకు, కార్యకర్తలకు జీవన్మరణ సమస్యలా మారిందనడంలో సందేహం లేదు.

గ్రామీణ ఓటర్లే ఊపిరి..!

తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో 85 పంచాయతీలకు గానూ 165 గ్రామాలున్నాయి. వీటిలో 1,61,790 మంది గ్రామీణ ఓటర్లున్నారు. ఇందులో 1,39,857 (86.44%) మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. 2014లో 43.17 శాతం అనగా 52,539 మంది గ్రామీణ ఓటర్లు వైసీపీని ఆదరించగా, 51.25 శాతం అనగా 62,365 మంది గ్రామీణ ఓటర్లు టీడీపీని ఆదరించారు. అదే 2019లోకి వచ్చేసరికి 50.27 శాతం అంటే 65,581 మంది గ్రామీణ ఓటర్లు వైసీపీని, 43.30 శాతం అంటే 56,488 మంది ఓటర్లు టీడీపీని ఆదరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధితో పాటు స్థానిక పాలనను గ్రామాల దరిచేర్చడంతో గ్రామీణ ఓటర్లలో 60% మంది తమవైపే ఉన్నారని వైకాపా భావిస్తోంది. ఆ లెక్కన నియోజకవర్గంలోని 83,914 మంది గ్రామీణ ఓటర్లు తమ వైపే ఉన్నారని వైకాపా నాయకులు పేర్కొంటున్నారు. నిరుద్యోగ భృతి, అభివృద్ధి, సంక్షేమం వంటి అంశాలు గ్రామీణులను సైతం ఆకర్షించాయని, అధిక శాతం గ్రామీణుల మద్దతు తమకే ఉందని తెదేపా నాయకులు పేర్కొంటున్నారు.

విజయంలో కీలకం..నారీ లోకం..!

జనారీలోకమే కీలకం..

నియోజకవర్గంలో 1,25,358 మంది మహిళా ఓటర్లుండగా 1,03,790 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో చేయూత, 24,280 మంది తల్లులకు అమ్మఒడి,432 కుటుంబాలకు వైయస్సార్ బీమా, 2027 కుటుంబాలకు చేదోడు, 87 వేల మంది ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఆసరా, 12,823 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు వంటి పథకాలతో పాటు కాపునేస్తం, ఈబీసీ నేస్తం ద్వారా ఆర్థిక సాయం అందించామని, దీంతో మహిళామణుల ఆదరణ తమకే ఉందని వైకాపా చెబుతోంది. ఆ లెక్కన 65% మంది మహిళా ఓటర్లు అంటే దాదాపు 67,463 మంది ఓటర్ల మద్దతు తమకే లభించిందని వైసీపీ భావిస్తోంది. ఉచిత బస్సు, మూడు గ్యాస్ సిలిండర్లు, అమ్మకు వందనం వంటి పథకాలకు మహిళలు ఆకర్షితులయ్యారని, ఈ ఎన్నికల్లో వారి మద్దతు పూర్తిగా తమకే ఉంటుందని తెదేపా నాయకులు భావిస్తున్నారు.

కులం బలం ఎటువైపు..!

నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు దాదాపు 45 వేలు, ముస్లింలు 42 వేలు, ఎస్సీ, ఎస్టీలు 35 వేలు, వాల్మీకులు 14 వేలు, యాదవులు 14 వేలు, కమ్మలు 13,900, బలిజలు 13,200, పద్మశాలీలు 21 వేలు, దూదేకులు 7,400, రజకులు 5,300, వైశ్యులు 5 వేలు వంతున ఉన్నారు. ఇరువురు అభ్యర్థులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారైనప్పటికీ వైకాపా, తెదేపా పార్టీల సామాజిక వర్గ సమీకరణలను బట్టి రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువ శాతం తమ వైపే మొగ్గు చూపే అవకాశం ఉందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. మాలలు, క్రైస్తవులతో పాటు నాయీబ్రాహ్మణులు, ముస్లింలు కూడా తమనే ఆదరిస్తారని వైసీపీ నాయకులు భావిస్తున్నారు. బీసీ సామాజిక వర్గాలైన వాల్మీకులు, యాదవులు వైసీపీకి ఓటేస్తే కమ్మలు, బలిజలు తెదేపాకు పెద్దపీట వేసే అవకాశం ఉందని వారంటున్నారు. ఆ లెక్కన చూసినా నియోజకవర్గంలో కులం బలం వైసీపీ వైపే మొగ్గు చూపుతోందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్కంఠతకు తెరదింపనున్న లెక్కింపు ప్రక్రియ(పాతచిత్రం)

ఏదీ ఏమైనా పోటీ హోరా హోరీగా ఉంటే 3 వేల నుంచి 5 వేల ఓట్ల ఆధిక్యతతో గాని, వైయస్ జగన్ మార్కు పనిచేస్తే 10 వేలకు పైగా ఓట్ల ఆధిక్యతతో గాని గెలుపు ఖాయమని వైసీపీ, ఉద్యోగుల్లో ప్రభుత్వ వ్యతిరేకత, కూటమి బలిమి, బాగా పనిచేస్తుందని, తద్వారా తామే 10 వేల నుంచి 15 వేల ఓట్ల ఆధిక్యతతో గెలుస్తామని తెదేపా ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

కన్నుల పండువగా శ్రీ నృసింహుని అశ్వవాహనోత్సవం

అశ్వవాహనోత్సవం జరుగుతున్న దృశ్యం

- ఉత్సవంలో పెద్దఎత్తున పాల్గొన్న భక్తజనం

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెన్నహోబిళంలో జరుగుతున్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం బహుళ షష్ఠి బుధవారం రాత్రి నారసింహుని అశ్వవాహనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతేకంగా అలంకరించిన నృసింహస్వామివారి ఉత్సవమూర్తిని అశ్వవాహనంపై కొలువుదీర్చిగా మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ శ్రీవారు ప్రధాన ఆలయం చుట్టూ విహరించారు. ఉదయం సుప్రభాతం, అభిషేకం, అలంకరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, బలిహరణ, మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, సత్యనారాయణస్వామి, ఉత్సవ ఉభయ దాతలు ఉరవకొండకు చెందిన అంగదాల నారాయణస్వామి, అంగదాల అంజనేయులు, అంగదాల అభినయ్, గాజుల నాగరాజు తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన వేరుశనగ విత్తనాలు అందించడమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్.

- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి రూరల్ మే 29 ప్రభాతవార్త

నాణ్యమైన వేరుశనగ విత్తనాలు అందించడమే లక్ష్యమరి సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు.జిల్లాలో 5,10,000 ఎకరాలలో వేరుశనగ పంట రైతులు సాగు చేస్తున్నారని ఇందులో భాగంగా బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని వ్యవసాయ ఏడీ కార్యలయ ఆవరణలో వ్యవసాయ గోదాము వద్ద వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీడ్ కార్పోరేషన్ ఎండి శివప్రసాద్ ఆర్డీఓ భాగ్యరేఖ, జలంధర్, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5,10,000 ఎకరాలలో వేరుశనగ పంట రైతులు సాగు చేస్తున్నారని 0-0.5 ఎకరాలు ఉన్న రైతుకు 30 కేజీల బ్యాగు ఒకటి,0.5-1.0 ఎకరాలు ఉన్న రైతుకి 30 కేజిల బ్యాగులు రెండు,1.01 ఎకరాల పైనున్న వారికి 30 కేజిల వేరుశనగ విత్తనాలల బ్యాగులు 3 పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అత్యధిక మంది రైతులు వేరుశనగ పంటపై ఆధారపడి ఉన్నారని తెలిపారు.ప్రస్తుతం వర్షాలు 100% కంటే అధికంగా పడుతున్నాయని ఈ సమయంలో రైతులు నాణ్యమైన వేరుశనగ విత్తనాలు రైతులకు అవసరమని ప్రతిపాదనలు పంపడం జరిగిందని ప్రస్తుతం ఆయా రైతు భరోసా కేంద్రాలలో 35వేల క్వింటాల్ విత్తనాలు రైతులకు సిద్దంగా ఉంచామని బుధవారం నుండి జిల్లా స్థాయిలో రాయితీపై వేరుశనట విత్తన పంపిణి కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని తెలిపారు. ఆయా రైతు భరోసా కేంద్రాలలోకే-6,టిసిజియస్-1694,కే -లేపాక్షి (కే -1812) వేరుశనగ విత్తనాలు రకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సీజన్లో వర్షాలు కూడా సాధారణ వర్షపాతం 590 మిల్లిమీటర్ల కాన్న 106% ఎక్కువగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. అనంతరం ఎనుములపల్లి కు చెందిని నాగమణి,చిన్న వీరప్ప,గంగన్న, వేమారెడ్డి,రైతులకు వేరుశనగ,కంది,ఉలవ, రాగి, విత్తనాలను జిల్లా కలెక్టర్ చేదుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు వెంకగబ్రహ్మం,ఏఈఓ ఆనంద్ నాయక్,సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతతకు భంగం కలిగించవద్దు - సీఐ

డి.హీరేహాళ్, మే 29 ప్రభాతవార్త:

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న రాయదుర్గం సీఐ శ్రీనివాసులు...

జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా ప్రశాంతతకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని రాయదుర్గం పట్టణ సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఓట్ల లెక్కింపఉ అనంతరం గ్రామంలో ప్రజలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గోడవలకు పాల్పడితే ఉపేక్షించే ప్రశక్తే లేదని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో

కల్యం గ్రామంలో కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు...

డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం, కల్యం గ్రామంలో సీఐ, స్థానిక ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, కణేకల్లు ఎస్సై, రాయదుర్గం, డి.హీరేహాళ్ సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారులలో మరియు ముఖ్యమైన కాలనీల గుండా పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ కొనసాగింది. ఓట్ల లెక్కింపు అనంతరం సమస్యతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా ముందు జాగ్రత్తలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజల్లో ఉన్న భయాందోళనను పొగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కును స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణం సమకూర్చడమే పోలీసుల సంకల్పమని ఆయన చెప్పారు. ఓట్ల లెక్కింపు అనంతరం గ్రామాల్లో గొడవలు నివారించి ప్రజల హక్కులకు భంగం కల్పించకుండా స్వేచ్ఛను కల్పించడమే పోలీసుల ధ్యేయమని ఆయన ప్రజలకు సూచించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో నిర్వహించే విజయోత్సవ ఊరేగింపులు, టపాసులు కాల్పడం లాంటి వాటిని నిషేధించడం జరిగిందని సీఐ ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలను హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు తర్వాత సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామసభల్లో సామాన్య ప్రజలకు ఆయన భరోసా కల్పించారు. అనంతరం గ్రామంలో నిర్వహించి రౌడీ షీటర్లు, పాత కేసుల్లో నేరస్తులైన ముద్దాయిల ఇళ్లను పోలీసులు అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టి కల్యం గ్రామంలో జయరామ్ అనే వ్యక్తి నుండి 50కర్ణాటక మద్యం పాకెట్లను స్వాదీనం చేసుకుని సీజ్‌చేసి నింధితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. కౌంటింగ్ అనంతరం గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్న మీరే బాధ్యులని రౌడీ షీటర్లను, పాత కేసుల్లోని నేరస్తులైన ముద్దాయిలను పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

నోట్ బుక్స్‌ను త్వరలో పంపిణీ చేస్తాం

కంబదూరు, మే 29 ప్రభాతవార్త

నోట్ పుస్తకాలను పరిశీలిస్తున్న దృశ్యం

నోట్ పుస్తకాలను త్వరలో పంపిణీ చేస్తామని కంబదూరు మండలం విద్యాధికారి మదనమోహన్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా పంపించిన నోట్ పుస్తకాలను ఆయన బుధవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిల్వ ఉంచిన నోట్ పుస్తకాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కంబదూరు మండల వ్యాప్తంగా 42 గ్రామాల్లో ఉన్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేస్తామని వెల్లడించారు.

ఓట్ల లెక్కింపుపై అవగాహన

రాయదుర్గం రూరల్, మే 29 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న ఈఆర్‌ఓ...

ఓట్ల లెక్కింపు విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈఆర్‌ఓ కరుణా కుమారి బుధవారం అన్ని రాజకీయ పార్టీ నాయకులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం స్థానిక తహాసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం వారి అధ్యక్షతన ఎన్నికల్లో పోటీ చేయు పార్టీ ప్రతినిధులు జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమయంను సారంగా నడుచుకోవాల్సిన విధి విధానాల పై తగిన సూచనలు, సలహాలను అందించారు. ప్రతి ఒక్కరు ఐడి కార్డు కలిగి ఉండాలని, ఉదయం 7గంటలకు స్ట్రాంగ్ రూమ్ తెరుస్తారన్నారు. కౌంటింగ్ విధానం రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 22రౌండల్లు కౌంటింగ్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాసీల్దార్ చిట్టిబాబు, ఎన్నికల డిప్యూటి తహాసీల్దార్ సుజాత, తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పసుపులేటి నాగరాజు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు... ఏడిఏ

రాయదుర్గం, మే 29 ప్రభాతవార్త:

ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఏడిఏ

ఎరువుల దుకాణాదారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏడిఏ లక్ష్మణ్ నాయక్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024సంవత్సరానికి సంబందించిన సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో ఎరువుల దుకాణాలల్లో నకిలీ విత్తనాలు విక్రయించకూడదని సూచించారు. విత్తనాలకు సంబందించిన అన్ని రికార్డులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. రైతులకు సరైన బిల్లులు ఇవ్వాలని నాణ్యమైన విత్తనాలను అందజేయాలన్నారు. విత్తనాలకు సంబంధించి సోర్స్ సర్టిఫికెట్లు ఉండాలని, స్టాకు రిజిస్టర్లు ప్రతి రోజు అప్డేట్ చేయాలని ప్రభుత్వం చే దృవీకరించబడిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

హిందూపురం టౌన్, మే 29 ప్రభాతవార్త

మాట్లాడుతున్న బాబావలి

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అధిక ఫీజులు వసూలు చేయడం, పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కొన్ని విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని సిబిఎస్‌సి పేరుతో పర్మిషన్లు లేకపోయినా పట్టణంలో ప్లెక్సీలు ఏర్పాటు చేసి తల్లిదండ్రులను విద్యాసంస్థలు మాయ చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా ప్రతి పాఠశాల పాటించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్, నిహాల్, హర్ష, కుమార్, భగత్, అభి, వినోద్, నవీన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చిమ్మ చీకట్లో బాదనహాళ్

నిర్లక్ష్యంలో విద్యుత్ అధికారులు...

డి.హీరేహాళ్, మే 29 ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాదనహాళ్ గ్రామంలో గత నాలుగు రోజులుగా గ్రామం అంతా చిమ్మ చీకట్లు నిలకొన్నాయి. గత శనివారం నుండి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో అందాకారం గ్రామంలో నెలకొంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకపోయిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గత నాలుగు రోజులుగా చిమ్మచీకట్లో గ్రామం ఉందని, రాత్రి పూట బయటికి రావాలంటే గ్రామంతా చీకటిమయంగా మారిందని, ఎప్పుడు ఈ విషపురుగుల బారినడతామో అన్న భయంతో గ్రామంలో జీవిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతోనే గ్రామంలో చీకటి నెలకొందని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకపోయిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు వెంటనే తగిన చర్యలు తీసుకొని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతులు చేయించి గ్రామంలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తీటకల్లులో కార్డెన్ సర్చ్ నిర్వహించిన యస్ఐ పరశురాముడు

తీటకల్లులో సోదాలు చేస్తున్న పోలీసులు

బ్రహ్మసముద్రం మే 29 ప్రభాతవార్త,

మండంలోని తీటకల్లులో యస్‌పి గౌతమి శాలి అదేశాలమేరకు కళ్యాణదుర్గం పట్టణ సీఐ,కుందుర్పి యస్ఐతో కలిసి యస్ఐ పరశురాముడు సమస్యాత్మక గ్రామం అయిన తీటకల్లులో పాతనేరస్తులు,రౌడీషీటర్ల ఇళ్ళలో కార్డన్ సర్చ్ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో కవాతు నిర్వహించి గ్రామాలలో కౌటింగ్ అనంతరం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు గొడవలకు ప్రజలు పోకుండా వుండాలని చూచించారు.

మామిడి చెట్లను నరికివేసిన గుర్తు తెలియని వ్యక్తులు

గోరంట్ల మే 29 ప్రభాతవార్త

చెట్లును నరికివేయడంతో విలపిస్తున్న రైతు.

మామిడి చెట్లను నిర్దాక్షిణ్యంగా రాత్రికి రాత్రే నిరికివేసిన సంఘటన గోరంట్ల మండలంలో చోటు చేసుకుంది.శ్రీసత్య సాయి జిల్లా గోరంట్ల మండలం వడిగేపల్లి పంచాయితీలోని దేవుల పల్లి చెరువు గ్రామనికి చెందిన గొల్ల నాగప్ప కుమారుడు గొల్ల ఆదినారాయణ మహాత్మగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పధకంలో భాగంగా పండ్ల తోటల పెంపకం క్రింద దాదాపు 350 చెట్లను తన మూడు ఎకరాల పొలంలో గత ఏడాది కాలంగా వంకల వాగులోని నీటిని తీసుకొచ్చి సాగు చేసుకుంటున్నాడు. అయితే రైతు ఆదినారాయణ తండ్రి నాగప్ప కూడా చెట్లను పశువులు మేయకుండా కాపలాగా ఉంటున్నాడు.అయితే మంగళవారం రాత్రిలో గుర్తు తెలియని వ్యక్తులు తన పొలంలోకి వెళ్లి దాదపు 260 చెట్లను విచక్షణారహితంగా నరికివేశారు.దీంతో బాధిత రైతు ఆదినారాయణ ఉదయం వెళ్లి చూడగా అప్పటికే చెట్లు నరికేశారు.దీంతో భాదిత రైతు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసులు నరికివేసిన చెట్లను పరిశీలించి,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నాసిరకం వేరుశనగ విత్తనాలు మాకొద్దు

గోరంట్ల మే 29 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన విత్తన వేరుశనగ కాయలను ప్రభుత్వం సబ్సిడి పద్దతిలో అందిస్తొంది.విత్తన కాయల సరఫరాలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాసిరకం విత్తనాలు రావడంతో ఈ విత్తనాలు మాకొద్దు బాబు అంటూ రైతులు వెనుతిరిగిన సంఘటన గోరంట్ల పట్టణంలోని మండల కాంప్లెక్స్ ఆవరణలోని వ్యవసాయశాఖ గొదాములో చోటుచేసుకుంది.ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పద్దతిలో రైతులుకు అందజేస్తున్న విత్తన వేరుశనగ కాయలను నాసిరకం సరఫరా చ ఏస్తున్నారని ఆగ్రహించిన రైతులు విత్తన కాయలను తీసుకోకుండా వెనుతిరిగారు.దీంతో వ్యవసాయ శాఖ అధికారి మునికృష్ణ చేసేది లేక ప్రస్తుతం 333 బస్తాలు వచ్చాయని 150 మంది రైతులు నగదు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారని మిగిలిన రైతులతో పాటు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి నాసిరకం వచ్చిన విత్తన కాయలను వెనక్కు పంపి మంచి విత్తన కాయలు తెప్పించి తర్వాత పంపిణి చేస్తామని తెలిపారు.ఒక లాట్(లోడ్) విత్తన కాయలు మాత్రమే తెప్పించామని బాగుంటే అందరికి సరఫరా చేయొచ్చని ఉద్దేశ్యంతో తెప్పించడం జరిగిందని వ్యవసాయ అదికారి తెలిపారు.మంచి విత్తన కాయలు వచ్చిన తర్వాతే తమకు ఇవ్వాలని గోరంట్ల పంచాయితీ పరిధిలోని రైతులు వెనుతిరిగారు.

వేరుశనగ విత్తనాలు తీసుకోకుండా వెనుతిరుగుతున్న రైతులు

కౌంటింగ్ అనంతరం ప్రజలు ప్రశాంతంగా ఉండాలి

పుట్టపర్తి రూరల్ మే 29 ప్రభాతవార్త

కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

కౌంటింగ్ అనంతరం కూడా గ్రామలలో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని ఎటువంటి అల్లర్లు, గొడవలు జోలికి వెళ్ళకుండా శాంతియుతంగా ఉండాలని జిల్లా ఎస్పి మాధవరెడ్డి సూచించారు. జిల్లావ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.బుధవారం జిల్లా వ్యాప్తంగా సిఐలు,ఎస్ఐలు, సిబ్బందితో కలసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా దాచి వుంచిన ఆయుధాలు,పేలుడు పదార్థాలు,బాణాసంచా, పెట్రోలు,డీజిల్,పత్రాలు లేని అనుమానిత వాహనాలను సీజ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్లో సిఐలు,ఎస్ఐలు సిబ్బందితో తనిఖీ చేపట్టారు.మడకశిర సర్కిల్ పరిధిలో అనుమతులు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.అదేవిధంగా అనుమానిత పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.ఎన్నికల కౌంటింగ్ సమయంలో తర్వాత కూడా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకొకుండా, శాంతిభద్రతలను పరిరక్షించే ఉద్దేశ్యంతో చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు అణచివేసి అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు.కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో పాటు శాంతి కమిటీల వారితో పోలీసులు సమావేశం నిర్వహించి ఎన్నకల కౌంటింగ్ అనంతం కూడా ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా అందరూ సహకరించాలని సూచనలు చేశారు.ఎన్నికల కౌంటింగ్ వరకు నిరంతరం అనుమానిత ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నారు.జిల్లాలో ఎక్కడా బాణా సంచా విక్రయించరాదని,పెట్రోల్ బంక్ సిబ్బంది,యజమానులు విడిగా బాటిల్స్ లోగాని క్యాన్‌లలో గాని పెట్రోల్,డీజిల్‌లను నింపరాదని పోలీసులు హెచ్చరించారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చ గొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన,ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని గ్రామ సభల ద్వారా ప్రజలకు సూచించారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీల పాత్ర కీలకం

పుట్టపర్తి రూరల్ మే 29 ప్రభాతవార్త

విజేతలకు బహుమతులు అందిస్తున్న అధికారులు

పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంలో మధ్యహ్న భోజన ఏజెన్సీల పాత్ర కీలకమని ఎంఈఓ బోల్లె ప్రసాద్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో ఏజెన్సి నిర్వహకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మంబల వ్యాప్తగా ప్రాథమిక,మాధ్యమిక,ఉన్నత పాఠశాలలకు చెందిన 47 పాఠశాలలకు గాను 40 పాఠశాలల ఏజెన్సీలు నిర్వహణలో పాల్గొన్నారు.ఎంఈఓ తో పాటు ఏడి రామకృష్ణ,ఏజెన్సి నిర్వాహకులు పలు సూచనలు చేశారు.మెనూ ప్రకారం వటలు వండాలని పరిశుభ్రత పాటించాలన్నారు.త్వరలోనే పాఠశాలను ప్రారంభం కానున్నాయని ఏజెన్సీలు సిద్ధంగా ఉండాలన్నారు.అనంతరం మండల పై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంటీలు వనిత ప్రశాంతి,ఎంఆర్‌సి సిబ్బంది నాగరాజు,రామ్మోహన్,శ్రీనివాసులు,రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కవిత,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహిత రిటైర్డ్ ఉపాధ్యాయులు బి వెంకటరత్నం,గ్లోబల్ పాఠశాల అధినేత డాక్టర్ శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ సమయంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం- సిఐ కొండారెడ్డి

పుట్టపర్తి టౌన్ మే 29 ప్రభాతవార్త

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు.

ఓట్ల లెక్కింపు తరువాత ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణ పనిచేస్తున్నామని పట్టణ సిఐ కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని చిత్రావతి రహదారి గుట్ట,కల్పవృక్షం తదితర ప్రాంతాల్లో సిఐ ఆధ్వర్యంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. అనుమానం ఉన్న ప్రతి ఇంటిని శోదా చేశారు.ఎలాంటి మారణాయుధాలు ఉన్న వాటిని స్వాధీనం చేసుకుంటున్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నకల కౌంటింగ్ తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పి మాధవరెడ్డి ఆదేశాలమేరకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు అణచివేసి అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా సమస్యాత్మక గ్రామల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు.ఎక్కడా బాణాసంచా, విక్రయించరాదని,పెట్రోల్,డీజిల్,లాజు విక్రయాలు చేయకుండా చర్యలు చేపట్టామన్నారు.ఘర్షణలు,అలజడుల సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టామని అవసరమైతే నగర బహిష్కరణ చేస్తామని పిడి యాక్ట్ ను ప్రమోగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు ప్రాధాన్యత

పుట్టపర్తి టౌన్ మే 29 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన విశ్వనాధరెడ్డి

ఏపిటిఎఫ్ రాష్ట్ర జనరలన కౌన్సిల్ లో సత్యసాయి జిల్లాకు ప్రాధాన్యత దక్కింది.బుధవారం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం కృష్ణా జిల్ల గుడివాడలో జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీలో జిల్లా నుండి నరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న ఫదరేషన్ నిర్మాణానికి విశేష కృషిచేసిన ఏ.విశ్వనాధరెడ్డిని రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన అక్కడ నుండి ఫోన్‌లో మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు.ఉపాధ్యాయుల సమస్యల సాధనకై మరింత భాధ్యతాయుతంగా కృషి చేస్తామన్నారు.ఆయన ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు హరిప్రసాద్‌రెడ్డి,కాలువ సురేంద్ర,పూర్వపు ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

గంధం (చందనం) పూత అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ నెట్టికంటుడు

- వైధికంగా శ్రీవారి ఉత్సవమూర్తి వద్ద తమలపాకుల లక్షార్చన పూజలు

గుంతకల్లు అర్బన్, మే 29 ప్రభాతవార్త

శ్రీగంధం (చందనం) పూత అలంకరణలో మూలవరులు శ్రీనెట్టికంటుడు

దక్షిణాది హనుమద్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రెండవరోజు బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి మూలవిరాట్‌ను గంధం (చందనం) పూతతో కూడిన అలంకరణ సేవల నిర్వహణ చేపట్టగా భక్తాదులు శ్రీవారిని నేత్రానందకరంగా దర్శించుకున్నారు. సదరు హనుమజ్జయంతి కార్యక్రమాలలో భాగంగా ప్రాతః కాలమున గర్భాలయంలో ఆలయ ప్రధానఅర్చకుడు గరుడాచార్యులు నేతృత్వంలో వేదపండితులు, అర్చకబృందం మూలవిరాట్ శ్రీఆంజనేయస్వామి వారిని అభిషేకాలతో పాటు గంధం

భక్తులతో సామూహికంగా అర్చక బృందం శ్రీవారికి విశేషంగా తమలపాకుల లక్షార్చన పూజలు దృశ్యం

(చందనం) పూత అలంకరణ గావించి విశేషంగా పూజలు నిర్వహించారు. ఈక్రమంలోనే శ్రీ హనుమద్ జయంతి వేడుకల నిర్వహణలో భాగంగా రెండవరోజు యాగశాలలో రుత్విక్కులు (పురోహితులు)లతో పాటు ఆలయ వేదపండితులు, అర్చకులు యాగశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వాస్తు, యోగిని, నవగ్రహ, సర్వతోభద్ర మండల, ప్రధాన దేవతా ఆరాధనలుతో పాటు వాస్తుహోమము, యోగిని, నవగ్రహహోమములు, సుందరకాండ, మన్యుసూక్త పారాయణము,శ్రీరామ,ఆంజనేయస్వామి వారి మూలమంత్రా నుష్ఠానములు, నీరాజన మంత్రపుష్పం,తీర్థగోష్ఠి తదితర కార్యక్రమాలను దేవాదాయ ధర్మాదాయ హిందూ సాంప్రదాయపద్ధతిన శాస్త్రోక్తంగా చేపట్టారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా ఆలయ ముఖమండపంలో సాయంత్రం 4గంటల నుండి ఆలయ ముఖమండపంలో శ్రీవారి ఉత్సవమూర్తి వద్ద ఆలయ అర్చకబృందం ఆధ్వర్యంలో వేదపండితులు, భక్తులు సామూహికంగా శ్రీవారికి తమలపాకులతో లక్షార్చనల పూజా కార్యక్రమాలను వైధికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ అధికారుల పర్యవేక్షణలో పలువురు ఆలయ అభివృద్ధి పాలక మండలి సభ్యులతో పాటు ఆలయ అధికారులు, సిబ్బంది, లక్షార్చన పూజా ధాతలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

తమలపాకుల లక్షార్చనలలో ఉత్సవమూర్తి శ్రీ ఆంజనేయస్వామి వారికి మహామంగళహారతి కార్యక్రమం నిర్వహణ దృశ్యం

రైతు భరోసా కేంద్రాల్లో ప్రారంభమైన విత్తన వేరుశనగ పంపిణీ

వేరుశనగ పంపిణీ చేస్తున్న అధికారులు

అమరాపురం, మే 29 ప్రభాతవార్త

మండలంలో ఖరీఫ్-2024 పంటకాలానికి సంబంధించి విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమం అన్ని రైతుభరోసాకేంద్రాల్లో బుధవారం ప్రారంభమైందని వ్యవసాయాధికారి మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1447 మంది రైతులకు గాను 4341 బస్తాల 1302.30 క్వింటాళ్లవేరుశనగ పంపిణీచేశామని తెలిపారు. కాగా మండలానికి ఇంకను వేరుశనగ విత్తనం కావాల్సి వుందని రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు వేరుశనగ విత్తనం అందిస్తామని ఆయన తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

వృద్ధులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, మే 29 ప్రభాతవార్త

పంచాయితీ రాజ్ ఛాంబర్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ యలమంచిలి బాబు రాజేంద్ర ప్రసాద్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు నిడిగల్లు సర్పంచు గోనుగుంట్ల భూషన్ తెలిపారు. నార్సింపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలో వికలాంగులకు, వృద్ధులకు నాన్ వెజ్‌తో కూడిన భోజన సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. బాబు రాజేంద్ర ప్రసాద్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో చేసుకోవాలని ఈ సందర్భంగా వృద్ధుల చేత పలికించారు. అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, తెలుగుదేశం కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిరుత సంచారం భయాందోళనలో ప్రజలు

అగళి, మే 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సాంబూది సమీపంలోని అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో చిరుత సంచారం చేస్తోందని, ఫలితంగా గ్రామప్రజలు, మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి దగ్గరగా చిరుత సంచారం చేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకుని చిరుతను బంధించి జూలో ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.



చిరుత తిరుగుతున్న దృశ్యం

03ATP27_03ATP27.qxd 29-05-2024 PM 10:05 Page 1

స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా ట్రాక్టర్ పంపిణీ

రామగిరి, మే 29 ప్రభాతవార్త

రామగిరి పంచాయతీకి ట్రాక్టర్‌ను అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన రామగిరి గ్రామ పంచాయితీకి స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా బుధవారం ట్రాక్టర్ పంపిణీ చేశారు. రామగిరి సర్పంచు నాగరాజు పంచాయితీ కార్యదర్శి నరేంద్ర శర్మ ద్వారా బుధవారం ట్రాక్టర్ పంపిణీ చేశారు. రామగిరి సర్పంచు నాగరాజు పంచాయితీ కార్యదర్శి నరేంద్ర శర్మ ద్వారా ఈ ఐచర్ ట్రాక్టర్‌ను అందించారు. ఈట్రాక్టర్‌ద్వారా పంచాయితీలోని చెత్తను సేకరించి చెత్త సేకరణ కేంద్రం వద్దకు తరలించడం జరుగుతుందని కార్యదర్శి తెలిపారు.

పరిటాల శ్రీరాములయ్యకు ఘన నివాళులు

శ్రీరాములయ్య స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న అభిమానులు

రామగిరి, మే 29 ప్రభాతవార్త

పోరాటాల ధీరత్వాన్ని పునికి పుచ్చుకుని పేదల కోసం ప్రాణాలు సైతం అర్పించిన కామ్రేడ్ పోరాటాల శ్రీరాములయ్యకు అభిమానులు, టీడీపీ నాయకులు బుధవారం ఘనంగా ని వాళులు అర్పించారు. ఆయనతోపాటు అమరులైన కామ్రేడ్ సుబ్బయ్య, కామ్రేడ్ లింగన్న, కామ్రేడ్ రామాంజినేయులను కూడా స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. కొత్తగేరిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థూపం వద్ద వారి శిలాఫలకాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటాల గురించి గుర్తుకు చేసుకున్నారు. వారిని పొట్టన పెట్టుకుని 49 సంవత్సరాలు పూర్తి అయిన వారు పేదల గుండెల్లో ఎన్నడూ నిలిచి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల క ఉటుంబ సభ్యులు, టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్‌నాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరాముడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతన్న, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు పాల్గొన్నారు.

విత్తన వేరుశెనగ కాయలు దుర్వినియోగం చేస్తే చర్యలు

వేరుశెగన విత్తనకాయలను పంపిణీ చేస్తున్న ఏఓ

రామగిరి, మే 29 ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వం సబ్సిడ సితో అందిస్తున్న విత్తన వేరుశనగ కాయలను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని ఏఓ మురళీకృష్ణ తెలిపారు. బుధవారం మండ లంలోని గంతిమర్రి రైతు భరోసా కేంద్రంలో విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయితీ ద్వారా పొందిన విత్తనకాయలను రైతులు బయట అమ్మినా దుర్వినియోగం చేసినా చర్యలు తప్పవని ఆయన తెలిపారు. విత్తన కాయలు తీసుకున్న రైతులు తప్పని సరిగా పంటలు సాగు చేసి ఈ పంట నమోదు చేయించుకోవాలని ఆయన రైతుకలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంతిర్రి ఎంపిఈఓ రామ్మోహన్ పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా విత్తన వేరుశనగ పంపిణీ - మండల వ్యవసాయ అధికారి ఉదయ్

చెన్నేకొత్తపల్లి, మే 29 ప్రభాతవార్త

వేరుశనగను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా విత్తన సాగు కొరకు వేరుశనక్కాయలు పంపిణీ కార్యక్రమం జరుగుతుం దని మండల వ్యావసాయ అధికారి ఉదయ్ తెలిపారు. బుధవారం చెన్నేకొ త్తపల్లి వ్యవసాయ కేంద్రం లో మండలాధికారి విత్తన వేరుశనగ కాయల పంపి ణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లా డుతూ.. ప్రస్తుతం మండలంలో కె6 రకం, అందుబాటులో ఉన్నాయని కె6 ధర 30 కెజిలు పాకెట్ 1710 రూపాయలు అని తె లియజేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ధార్వాడలో రోడ్డు ప్రమాదం - తెలంగాణ నివాసి మృతి

ధార్వాడ,మే29,ప్రభాతవార్త ప్రతినిధి

ధార్వాడ పట్టణం సమీపంలో ఇవాళ తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక నేవీ సిబ్బంది మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు తెలంగాణ నల్గొండకు చెందిన సందీప్ రెడ్డి (32) అనే నేవీ సిబ్బంది మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా ఎదురు నుంచి వచ్చినలారీ ఢీకొట్టడంతో సదరు యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.ఇతడు తెలంగాణలోని నల్గొండకు చెందినవాడని పోలీసులు తెలిపారు.ప్రమాదానికి కారకుడైన లారీ డ్రయివరును పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.ఈమేరకు కేసు నమోదు చేసుకున్నారు.

పరీక్షా కేంద్రాన్ని వెతుక్కోవడానికి విద్యార్థుల అవస్థలు..!

- సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోలేక పరీక్ష రాయలేని పలువురు విద్యార్థులు - పరీక్షా కేంద్రంవద్ద న్యాయం కోసం ఆందోళనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు - తమ పిల్లలు ఒక విద్యాసంవత్సరం కోల్పోవడానికి బాధ్యులెవరని ఆగ్రహం

పరీక్షా కేంద్రంవద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉషోదయ పాఠశాల పేరుకు బదులు పరీక్షా కేంద్రానికి మహాత్మా జూనియర్ కాలేజ్ అంటూ బోర్డు ఉన్న దృశ్యం, విద్యార్థికు జారీ చేసిన హాల్ టికెట్‌లో ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఉరవకొండ అని మాత్రమే రాసివున్న దృశ్యం

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త

ఎక్కడుందో కూడా తెలియని పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని వెతుక్కోవడానికి గాను 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్ష రాయాల్సి విద్యార్థులు అవస్థలు పడిన ఘటన ఉరవకొండలో బుధవారం చోటు చేసుకుంది. పరీక్షా కేంద్రాన్ని గుర్తించి అక్కడికిచేరుకోలేక పదులసంఖ్యలో విద్యార్థులు పరీక్షరాయలేకపోగా మరికొందరు అతికష్టం మీద ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకొని పరీక్ష రాయడంకోసం తల్లిదండ్రులతో కలిసి ఆందోళనకు దిగాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే...

బుధవారం జరిగిన సైన్సు పేపర్-1 పరీక్షకు ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాలకు చెందిన 157 మంది విద్యార్థులను ఉరవకొండ పట్టణంలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పరీక్షా కేంద్రానికి కేటాయించారు. అయితే సదరు పాఠశాల ఇదివరకు స్టేట్ బ్యాంకు నిర్వహించిన 10వ వార్డులోని భవనంలో కొనసాగగా సదరు పాఠశాల నేడు విద్యుత్ సబ్ స్టేషన్ వెనుకవైపున మహాత్మాజూనియర్ కళాశాల భవనాల్లో నిర్వహిస్తున్నారు. అయితే అక్కడ పాఠశాల పేరుతో దాని యాజమాన్యం కనీసం ఎక్కడా బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాన్ని వెతుక్కోవడానికి అవస్థలు పడాల్సి వచ్చింది. చివరికి గూగుల్ మ్యాప్‌లో వెతికితే పాఠశాల చిరునామా ఇందిరానగర్ అని చూపిస్తుండటంతో దాని కోసం గంటల తరబడి అన్వేషించాల్సి వచ్చింది. ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు పరీక్ష జరుగాల్సి ఉండగా అతికష్టం మీద పరీక్షా కేంద్రానికి చేరుకున్న పలువురు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి పరీక్ష రాయడానికి అనుమతించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. చివరికి వారిని పరీక్ష రాయడానికి అనుమతించడంతో ఆందోళన విరమించారు.

అయితే ఎంత వెతికినా పరీక్షా కేంద్రం చిరునామా దొరక్క అనేకమంది విద్యార్థులు పరీక్ష రాయలేకపోవడం విశేషంగా చెప్పాలి. ఉషోదయ పరీక్షా కేంద్రంలో సైన్సు పేపర్-1 పరీక్షకు 157 మంది కేటాయించగా కేవలం 88 మంది విద్యార్థులు మాత్రమే పరీక్ష రాయగా 69 మంది పరీక్ష రాయలేదు. పరీక్ష రాయలేకపోయిన వారితో సగం మంది విద్యార్థులు పరీక్షా కేంద్రం చిరునామా వెతుక్కోలేకపోయిన వారే ఉన్నట్లు తెలుస్తోంది. ఒక విద్యా సంవత్సరాన్ని కోల్పోవాల్సి వచ్చి భవిష్యత్తు నాశనం కావడానికి బోర్డు ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్ బాధ్యత వహిస్తుందా లేక కనీసం బోర్డు కూడా పెట్టకుండా పాఠశాల నిర్వహిస్తున్న ఉషోదయ పాఠశాల యాజమాన్యం బాధ్యత వహిస్తుందా లేక అన్నీ తెలిసి కూడా తమకేదీ పట్టదన్నట్టు వ్యవహరిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు బాధ్యత వహిస్తారా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రశ్నించారు. ఎవరో చేసిన తప్పుకు పదుల సంఖ్యలో విద్యార్థులు ఏడాది కాలాన్ని కోల్పోవాల్సి రావడం బాధాకరం. సదరు పాఠశాల పరీక్షా కేంద్రంలోనే విద్యార్థులు సైన్సు పేపర్-2, సోషియల్ పరీక్షలు కూడా రాయాల్సి ఉంది. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారులు, బోర్డు ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్ ఎలా స్పందిస్తు ందో, ఎవరిని బాధ్యులను చేస్తుందో వేచి చూడాల్సి ఉంది.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ గోపాల్‌నాయక్

ధర్మవరం రూరల్, మే 29 ప్రభాతవార్త

కుకింగ్‌పై శిక్షణ నిస్తున్న దృశ్యం

ప్రతి పాఠశాలలోనూ భోజనం నాణ్యతగా ఉండేటట్లు చూడా లని ఎంఈఓలు గోపాల్ నా యక్, రాజేశ్వరి దేవి పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని సుందరయ్య నగర్‌లో గల శ్రీగణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎండీఎం, సిసిహెచ్ ట్రైనింగ్, అండ్ కుకింగ్ కాంపిటీషన్స్ పై శిక్షణా తరగతులను నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థులకు సూచి, శుభమైన నాణ్యమైన భోజనము అందించినప్పుడే వారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మధ్యాహ్న భోజనం ఎలా చేయాలి..? పదార్థాలు ఎంత మోతాదులో వాడుకోవాలి అన్న విషయాలను వివరించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రయోగాత్మకంగా భోజనాలను కూడా చేసి చూపించడం జరిగింది అన్నారు. తర్వాత జరిగిన కుకింగ్ కాంపిటేషన్‌లో మొదటి విజేత సి.లక్ష్మిదేవి మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపేటకాగా, రెండవ విజేత ఎం.రత్నమ్మ బిఎస్ఆర్ బాయ్స్ మున్సిపల్ హై స్కూల్ సంజయ్ నగర్, మూడవ విజేత టి.మంజరి జడ్పీ హై స్కూల్ వారు గెలుపొందడం జరిగిందన్నారు. ఈ శిక్షణా తరగతులు మాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని భోజన నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆఫీసు సిబ్బంది, సిఆర్ఎంటిఎస్, పిటిఎల్ఎస్ వారు పేర్కొన్నారు.

ప్రతి రైతుకు వేరుశనగ విత్తన పంపిణీ తప్పక జరుగుతుంది- ఏడిఏ కృష్ణయ్య

ధర్మవరం రూరల్, మే 29 ప్రభాతవార్త

విత్తన వేరుశనగను రైతులకు అందజేస్తున్న దృశ్యం

ప్రతి రైతుకు వేరు శనగ విత్తన పంపిణీ తప్పక జరుగుతుందని, రైతులు కూడా సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ ఏడిఏ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పోతుకుంట రైతు భరోసా కేంద్రంలో నిర్వహిస్తున్న వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతుకలు అనుకూలంగా ఉండే విధంగా రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం జరుగుతోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే ఫలితాలు ఉంటాయని తెలిపారు. విత్తనం దుర్వినియోగం జరిగితే ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలకు అనర్హులు అవుతారని తెలిపారు. ఇంత వరకు ధర్మవరం మండలంలో 2513 మంది రైతులకు 2,223 క్వింటాళ్ల వేరుశనగ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిముస్తఫా, వ్యవసాయకార్యాలయంసిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా వేరుశనగ పంపిణీ

అగళి, మే 29 ప్రభాతవార్త

వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలో మంగళవారం నుంచి వేరుశనగ కాయల పంపిణీ జరుగుతోంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేరుశనక్కా యల పంపిణీ జరిగినట్లు ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. 367 మంది రైతులు 1036 బ్యాగులను కొనుగోలు చేసినట్లు ఏఓ తెలిపారు. 310.8 క్వింటాళ్ల వేరుశనక్కాయలను మంగళవారం అర్హులైన రైతుకలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అర ఎకరా ఉన్న రైతులకు ఒక బ్యాగు, ఎకరా ఉన్న రైతులకు రెండు బ్యాగులు, రెండున్నరన ఎకరా భూమి ఉన్న రైతుకలు మూడు బ్యాగుల ప్రకారం పంపిణీ చేసినట్లు తెలిపారు. 30 కెజిల వేరుశనగ బస్తా 1710 రూపాయల ప్రకారం ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విత్తన శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారి

ధర్మవరం రూరల్, మే 29 ప్రభాతవార్త

విత్తన శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పట్టణంలోని విజేత అగ్రిటెక్ శ్రీ సాయి సీడ్స్ వేరుశనగ విత్తన శుద్ధి కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వైవి.సుబ్బారావు, ఏపిసీడ్స్ ఎండి.శివ ప్రసాద్, ధర్మవరం ఏడిఏ కృష్ణయ్య, ఏపి సీడ్స్ డీఎం సుబ్బయ్యలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విత్తన నాణ్యత తూకాలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విత్తన నాణ్యతలోను తూకాలలోనూ ఎటువంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. విత్తన నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలని విత్తన శుద్ధి కేంద్ర యజమానులకు తెలిపారు. రైతుల నుంచి ఫజర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ప్లాంట్ యజమానులు రమణారెడ్డి, కొండారెడ్డి, ఏఈఓలు ప్రతిభ, అశ్విని, జగదీష్, ఉపేంద్ర పాల్గొన్నారు.

రైతులకు విత్తన వేరుశనగ కాయల పంపిణీ

గుడిబండ, మే 29 ప్రభాతవార్త

విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తున్న వీరనరేష్

మండలంలోని రైతు భరోసా కేంద్రా లలో ఖరీఫ్-2024 సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకున్న రైతులం దరికీ వేరుశనగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దేవరహట్టి, గుణేమోరబగల్ మినహా మిగతా రైతు భరోసా కేంద్రాలలో అన్నింటిలోనూ వేరుశనగ పంపిణీ నిర్వహించారు. మండలంలో ఇప్పటి వరకు 2500 క్వింటాళ్ల విత్తన వేరుశనగ కాయల కోసం రైతులు నమోదు చేసుకోగా, 1400 క్వింటాళ్ల వేరుశనగ మాత్రం రావడం జరిగిందని మ ండల అధికారి వీరనరేష్ తెలిపారు. మిగతా రైతులకు వేరుశనగ కాయలను కొన్ని రోజుల్లోనే పంపిణీ చేస్తామన్నారు. అదే విధంగా ఇంకా అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సంధ్యనాగవేణి, రమేష్, నరసింహమూర్తి, ప్రసూన, రాధిక తదితర రైతు భరోసా కేంద్రం అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

పరామర్శిస్తున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, మే 29 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళికి చెందిన తెలుగుదేశం కార్యకర్త రాజు(32) గత వారం గుండెపోటుతో మృతి చెందారు. రాజీవ్ వైకుంఠ సమారాధన కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం నూరి పోశారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి రాజన్న, ప్రధాన కార్యదర్శి జయరామ్, తిప్పేస్వామి, జయరామప్ప, రంగనాథ్, షౌకతలి, రవికుమార్ తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోండి - ఏపిఓ భార్గవి

ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎపిఓ భార్గవి

గుడిబండ, మే 29 ప్రభాతవార్త

మండల పరిధజలోని చిగతుర్పి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను ఎపిఓభార్గవి తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని అలాగే రోజువారీ కూలీ పూర్తిగా అందే విధంగా పనులు చేయాలని కూలీలకు సూచించారు. అదే విధంగాకూలీలకు అవసరమైన పనిదినాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెట్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసి లక్ష్మానాయక్, టెక్నికల్ అసిస్టెంట్ దాస్, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ పాల్గొన్నారు.

ప్రేమతత్వంతో శాంతియుతంగా జీవించాలి

సభలకు పెద్దఎత్తున భక్తులు హాజరైన దృశ్యం

గుత్తి, మే 29 ప్రభాతవార్త

నేటి సమాజంలో ప్రజలు కక్షలు, కార్పణ్యాల జోలికి వెళ్లకుండా ఏసుప్రభువు బోధనానుసారంతో ప్రేమతత్వంతో శాంతియుతంగా జీవించాలని రెవరెండ్ అద్భుతకుమార్, మణికుమారి, రెవరెండ్ శామ్యుల్‌భూషణం, రెవరెండ్ కనకప్రసాద్ పేర్కొన్నారు. గుత్తి పట్టంలోని లచ్చానుపల్లిరోడ్డులో వున్న బైబిల్‌మిషన్ ప్రార్థనశాలలో మహిమ సువార్త మహాసభలు, సంగీత మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో 200పైగా కూటములు ఏర్పాటు చేసి ప్రభువు బోధనలను అందిస్తున్నామన్నారు. ఏసుప్రభువును రక్షణగా పొంది తమ పాపపరిహారం చేసుకోవాలన్నారు. ఈ మహాసభలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జితేంద్రనాథ్, రెవరెండ్ సజీవం, రెవరెండ్ ఏసురాజు, పెద్దఎత్తున ఫాస్టర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మృతి

గుత్తి, మే 29 ప్రభాతవార్త

జాకబ్ (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని తురకపల్లిరోడ్డులో నివాసం వుండేనప్రముఖ మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు, శిక్షకుడైన జాకబ్ (67) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడేవాడు. ఫుట్‌బాల్ క్రీడాకారునిగా ఆయన ఎన్నో క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. అంతర్‌రాష్ట్ర పోటీల్లో పాల్గొన్నారు. యువతీ యువకులకు శిక్షణ ఇచ్చేవారు. క్రీడలతో పాటు స్నేక్‌కాచర్‌గా ప్రజానీకానికి సుపరిచితులు. ఎలాంటి విషపు పాము అయినా జనాల్లో సంచరిస్తున్నా దానిని పట్టి అడవిలో వదిలేవారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. ఆయన మృతి పట్ల వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, క్రీడాకారులు, సిఎస్ఐ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

నాణ్యమైన విత్తన వేరుశనగ అందిస్తున్నాం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తి, మే 29, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 100%కంటే ఎక్కువగావర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని, ఈ సమయంలో రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలు అందిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. నాణ్యమై వేరుశనగ విత్తనాలు వాడడం ద్వారా అధిక దిగుబడి, రాబడి సాధించవచ్చనిపిలుపునిచ్చారు. బుధవారం పట్టపర్తి మండల పరిధిలోని వ్యవసాయ ఎడి కార్యాలయం ఆవరణంలో వ్యవసాయగోదాము వద్ద వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 90 వేల క్వింటాళ్ళ వేరుశన అవసరమని ప్రస్తుతంఆయారైతు భరోసా కేంద్రాల్లో 35 వేల క్వింటాళ్ళను అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా స్థాయిలో రాయితీపై వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నామని, ఆయా రైతుభరోసా కేంద్రాల్లో కె-6, టిసిజిఎస్-1694, లేపాక్షి కె-1812 వేరుశన విత్తన రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 5,10,000 ఎకరాల్లో వేరుశనగ పంటను రైతులు సాగు చేస్తున్నామని, 0.5 ఎకరాలు గల రతులకు ఒక 30 కెజీల బస్తా, 0.5నుండి 1 ఎకరం ఉన్న రైతులకు రెండు బస్తాలు, 1 ఎకరం కంటే ఆపైగా భూమి ఉన్న రైతులకు 3 బస్తాలు చొప్పున సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సీజన్‌లో సాధారణ వర్షపాతం 590 మిల్లీమీటర్ల కన్నా 106% ఎక్కువగా పడే అవకాశం ఉందనివాతావరణ శాఖ తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సీడ్ కార్పోరేషన్ ఎండి శివప్రసాద్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, జలంధర్, వ్యవసాయాధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

యాంటిసిపేటరి బెయిల్ కోసం సెషన్స్ కోర్టుకు మనవి చేసిన ప్రజ్వల్ రేవణ్ణ

బెంగళూరు,మే29,ప్రభాతవార్త ప్రతినిధి

అశ్లీల విడియోల కేసులో తనను సిట్ అధికారులు అరెస్టు చేయకుండా చూసేందుకు హాసన్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ బుధవారం తన లాయర్ల ద్వారా బెంగళూరు సెషన్స్‌కోర్టుకు యాంటిసిపేటరి బెయిల్ పిటీషన్ పెట్టుకున్నాడు. ప్రజ్వల్ తరపున పలువురు లాయర్లు ఇప్పటికే ఈమేరకు సెషన్స్ కోర్టుకు బెయిల్ పిటీషన్ వేసినట్లు సమాచారం. తాను ఈనెల 30న రాత్రి బెంగళూరుకు వచ్చి సిట్ అధికారుల ముందు లొంగిపోతానని విడియోను విడుదల చేసిన ప్రజ్వల్ తాజాగా తనను సిట్ పోలీసులు అరెస్టు చేయకుండా చూసేందుకు యాంటిసిపేటరి బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నాడు. మాజీ మంత్రి రేవణ్ణ ఇంటి వంటమనిషి రేప్‌కేసులోను ప్రజ్వల్ ఎ1 నిందితుడిగా ఉన్నారు.కెఆర్ నగర్ పనిమనిషి కిడ్నాప్ కేసులోను ఇతడు సిట్ పోలీసుల ముందు హాజరు కావాల్సి ఉంది.తాను స్వదేశానికి వచ్చి సిట్ పోలీసుల ముందు లొంగిపోతే ఈ రెండు కేసుల్లోను అధికారులు వెంటనే తనను అరెస్టు చేస్తారనే భయంతో ప్రజ్వల్ యాంటిసిపేటరి బెయిల్‌కు పిటీషన్ పెట్టుకున్నాడు.

04ATP29_04ATP29.qxd 29-05-2024 PM 10:06 Page 1

కౌంటింగ్ నేపథ్యంలో.. సమస్యాత్మక గ్రామాలలో డ్రోన్ కెమెరాలతో పటిష్ట నిఘా

అనంతపురం, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి

కౌంటింగ్ నేపథ్యంలో సమస్యాత్మక/ ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలలో ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావులేకుండా ముందస్తుగా పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా వేశామని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలో హింసాత్మక ఘటనలకు తావు లేకుండా డ్రోన్ కెమెరాల ద్వారా పహారా వేశామన్నారు. అల్లర్లు, ఘర్షణలకు దిగేందుకు సిద్ధపడుతున్న మూకల కదలికలు, కార్యకలాపాలను ముందుగానే డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి సద్దుమణిచేందుకు ముందస్తు చర్యలు చేపడతామన్నారు. ఘర్షణల కోసమని ముందస్తుగా మిద్దెలపై రాళ్లు, కట్టెలు, తదితరాలు సమీకరించుకునేవారిని పసిగడతామన్నారు. గ్రామాల్లో అపరిచితులు, అనుమానితుల సంచరింపు, ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెదిరింపులు, కవ్వింపు చర్యలు వైరి వర్గాలు తలపడటం లాంటి చట్ట వ్యతిరేక కార్య కలాపాలను అణచి వేస్తామన్నారు. అంతేకాకుండా 144 సెక్షన్ ఉత్తర్వు లను ఉల్లంఘించి ప్రజలు గుమిగూడటం, గుంపులుగా ఏర్పడటం లాంటి ఉల్లంఘనలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం విజయోత్సవ ర్యాలీలు నిర్వ హించడం, బాణాసంచా కాల్చడ ం నిషేధమని, వీటిని ఉల్ల్ంఘి ంచినా, ఘర్షణలు, హింసకు ప్రే రేపించడం లాంటి ఘటనలకు ది గితే అలాంటి వారిపై కూడా చ ర్యలుంటాయన్నారు. జిల్లాలోని అన్ని సమస్యాత్మక గ్రామాలలో ను డ్రోన్ కెమెరాలతో పెట్రోలింగ్

డ్రోన్ కెమెరాలతో పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

నిర్వహిం చేలా కార్యచరణకు దిగామన్నారు. ఇప్పటికే తాడిపత్రి అనంతపురం, అనంతపురం రూరల్ సబ్ డివిజన్లలో డ్రోన్ కెమెరాల పెట్రోలింగ్ ప్రారంభించామని, మిగతా ప్రాంతాల్లో కూడా నిర్వహి స్తామన్నారు. డ్రోన్ ఆపరేటింగ్ పై కూ డా ప్రత్యేక తర్ఫీదునిచ్చి సుశిక్షితులైన పోలీస్ సిబ్బందిని కేటాయించామన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు పోలీసులతో సహకరించి ఎలాంటి అవా ంఛనీ య ఘటనల జోలికి పోకుండా ప్రశాంతంగా ఉండాలని ఎస్పీ విజ్ఞ ప్తి చేశారు.

నాణ్యమైన వేరుశనగ విత్తనాలను అందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 29 ప్రభాతవార్త

ఎలాంటి రాజీ లేకుండా నాణ్యమైన వేరుశనగ విత్తనాలను రైతులకు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో వున్న విజయ ఆగ్రో సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విత్తన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్‌లో విత్తనాల నాణ్యతను వ్యవసా య శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు.

30 కిలోల బస్తాలో 4 శాతం మాత్రమే సహజసిద్ధమైన పు చ్చు లేదా చెడిపోయినవి వుండవచ్చని అంతకుమించి వుండరాదన్నారు. 70 శాతం విత్తనాలు మొలకలు వచ్చేలా విత్తనాలు నాణ్యతగా వుండాలని, సెల్లి ంగ్ శాతం 70 శాతం వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కె-6 విత్త నాలు కాకుండా ఇతర రకాలను ప్రోత్స హించాలన్నారు. ఇందుకోసం కదిరి, కర్ణాటకలోని వ్యవసాయ పరిశోధన స్థానాలను పరిశీలించాలని, వచ్చే ఏడాది నాటికి కె-6 విత్తనాలతో పాటు ఇతర రకాల వేరుశనగ విత్తనాలు అందుబాటులో వుండేలా చూసుకో వాలన్నారు. కె-6 రకం విత్తనాలు 30 కిలోల బస్తాకు ఎంత దిగుబడి వస్తు ంది, ఒక ఎకరాకు ఎన్ని కిలోల విత్తనాలు సాగు చేస్తారు, దిగు బడి ఎంత వస్తుంది తదితర వివరాలను రైతులను,

వేరుశనగ నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అధికారులను అడిగి తెలుసు కున్నా రు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రవి, అనంతపురం ఇన్‌చార్జ్ ఏఒ సోమశేఖర్, వ్యవసాయ అధికారి సాయిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలరావుకు అత్యున్నత పదవి వరించడం ఎంతో ఆనందంగా ఉంది

- ఫర్ ద సోసైటీ వ్యవస్థాపకులు పోతుల రాధాకృష్ణ, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు

అనంతపురం రూరల్,మే 29ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గానికి చెందిన కె.వేణుగోపాలరావుకు హిమాలయన్ విశ్వవిద్యాలయ వీసి అత్యున్నత పదవి వరించడం ఎంతో ఆనందంగా ఉందాని ఫర్ ద సోసైటీ వ్యవస్థాపకులు పోతుల రాధాకృష్ణ, వివిధ కుల సంఘల నాయకులు పేర్కొన్నారు.ప్రొపెసర్ కె.వేణుగోపాలరావు హిమాలయన్ విశ్వవిద్యాలయ వీసిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఫర్ ద సోసైటీ వ్యవస్థాపకులు పోతుల రాధా కృష్ణ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడంతో ఈఈ అభినందన సభకు జిల్లాలోని వివిధ కుల ఉద్యోగ సంఘ అధ్యక్షులు, ఉద్యోగులు తరాలివచ్చి అబినందన ససభ కార్య క్రమాని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫర్ ద సోసైటీ వ్యవస్థాపకులు పోతుల రాధాకృష్ణ మాట్లాడుతూ నేడు దేఏశ వా ్యప్తంగా యూనివర్సిటీలు నీర్వీ ర్యమైపోపోయాన్నారు.అదే విధంగా బిజెపి పాలనలో దేశాన్ని తిరోగమన వవాదం లలోకి తతీససుకపోవడం జరుగుతుందన్నారు.బడుగు బలహీన వర్గానికి చెందిన కె.వేణుగోపాలరావుకు హిమాలయన్ విశ్వవిద్యాలయ వీసి అత్యున్నత పదవి వరించడం ఎంతో ఆనందించదగ విషయమన్నారు. ప్రొపెసర్ కె.వేణు గోపాలరావు మాట్లాడుతూ నిజోనికిది అబినందన సభలా లేదని బీసిల విజయోత్సవ సభలా ఉందన్నారు.బహుజనుల జనాభా ప్రాతిప దికన దక్కలల్సిన వాటా దక్కడం లేదన్నారు.ఇలాం టీ సభలు బహుజనుల్లో కొత్త ఉత్సాహాన్ని

మాట్లాడుతున్న పోతుల రాధాకృష్ణ.

వీసి కె.వేణుగోపాలరావును సన్మానిస్తున్న దృశ్యం:

నింపు తాయన్నారు.అనంతరం వారు ప్రొపెసర్ కె.వేణుగోపాలరావును ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో పుట్టా శ్రీధర్,బండి నాగరాజు,అబ్దుల్ రసూల్,బండారు శంకర్, సుబ్బన్న, సదాశివరెడ్డి,కొత్తపల్లి సురేష్,వరప్ర సాద్ ,సగర శ్రీకాంత్, వెంకట రంగయ్య, వడ్డేర లక్ష్మినారాయణ,షేక్ నబి రసూల్,వన్నప్ప, మురళీ కృష్ణ, చేగువేరా హరి,,కురుబ మంజునాథ్,తలారి రామాంజి నేయులు, లక్ష్మ ణ రావు,ఎండి నాగభూషణం,నారాయణస్వామి యాదవ్,,వాల్మీకి గంగాధర్, పిడుగు శ్రీనివాస్‌తో పాటు అధిక సంఖ్యలో బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంఘా ల నాయకులు,విధ్యార్థి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

- గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టండి - జిల్లా ఎస్పీ గౌతమిశాలి

ఆత్మకూరు మే 29 ప్రభాతవార్త

మండలంలోని గ్రామాల్లో సమస్యలను సృష్టించే వారిని త్వరితగతిన బౌండోవర్ చేయించాలని,కౌటింగ్ రోజున అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు పోలీసులను జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశించారు.బుధవారం ఆత్మకూరు పోలీసు స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు,అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులపై ఆరా తీశారు. సమస్యాత్మక గ్రామాల్లో తరుచూ పర్యటిస్తూ సమాచారాన్ని తెలుసుకొని, సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గ్రామసభలు,కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లపై దృష్టి సారించాలని, గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలియపరిచారు. ఎన్నికల కౌటింగ్ తర్వాత గ్రామాల్లో హింసకు తావులేకు ండా ముందు జాగ్రతలు తీసు కోవాలని ఎస్పీ గౌతమిశాలి పోలీసు సిబ్బందిని ఆదేశించారు. పోలీ సుస్టేషన్ పరిసరాలతో పాటు పోలీసు స్టేషన్‌లో గల పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇటు కలపల్లి సి,ఐ నరేంద్రెడ్డి,ఎస్ఐ మునీర్ అహ్మద్,పోలీసు సిబ్బం

పోలీసు స్టేషన్‌ను తనిఖీ నిర్వహిస్తూన్న జిల్లా ఎస్పీ గౌతమిశాలి

ది పాల్గొన్నారు.

గెలుపోటములపై భారీగా బెట్టింగుల పర్వం

- ముఖ్యమంత్రిగా మరోసారి జగన్.. కాదుకాదు.. చంద్రబాబు అంటూ గెలుపోటములపై ఎవరి ధీమా వారిదే..!

కూడేరు, మే 29 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు ముఖ్యమంత్రిగా మరొకసారి జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి అధికారం చేపడుతుందని కాదుకాదు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఎన్డీఏ కూటమి గెలుస్తుందని జోరుగా బెట్టింగులు జరుగుతున్నట్లు ప్రధాన సమాచారం. 2024 సార్వత్రిక ఎ న్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ వైఎస్ ఆర్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గెలుపోటములపై ఎవరి ధీమా వారిదే అనే చందంగా మండల వ్యాప్తంగా భారీగా బెట్టింగుల పర్వం జరుగుతున్నట్లు ఆ నోట ఈ నోట వినడపడుతోంది. ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి తక్కువ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుస్తూ రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి పార్టీ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలుపుపై టిడిపి ముఖ్య నాయకులు కొంత మంది వైసిపి నాయకులతో మధ్యవర్తిత్వం ద్వారా అంతర్గతంగా నిర్వహించే బెట్టింగులు ఒకటికి రెండు వంతున పందాలు కాస్తున్నట్లు సమాచారం. అయినప్పటికీ వైసీపీ పార్టీకి ముఖ్య నాయకులు కొంత మంది రాష్ట్ర వ్యాప్తగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమా ణ స్వీకారం చేస్తాడని గెలుపుపై అధికంగా బెట్టింగులు కూడేరు మండలంలో అంతర్గ తంగా జరుగుతున్నాయని పలువురు



రాజకీయ విశ్లేషకులు తెలు పుతున్నారు. మండలంలో లక్షల్లో బెట్టింగులు అంతర్గతంగా గెలుపు ఓటములపై పందాలు కాశారని సమాచారం. జూన్ 4వ తేది కౌంటింగ్ నిర్వ హిస్తున్న నేపథ్యంలో వైసిపి తెలుగుదేశం పార్టీ గెలుపోటములపై మధ్యవర్తుల ద్వారా బెట్టింగులు నిర్వమించడం ఇదే మొదటిసారి అని చాలా మంది విశ్లేషకులు భావిస్తున్నారు. ఉత్కంఠ భరితంగాఉన్న గెలుపు ఓట ములపై కచ్చితమైన నిర్ణయాన్ని ఏ పార్టీలోనే చెప్పడం లేదని అంతర్గతంగా ఎవరికి వారే ధీమాలు వ్యక్తం చేస్తూ ఒంటెద్దు పోకడలతో జూన్ 4వ తేది వరకు వేచి చూడక దతప్పదని ఆయా పార్టీల రాజకీయ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మండల వ్యాప్తంగా గెలుపు ఓటములపై భారీగా బెట్టింగులు రహస్యంగా ఒకరినొకరు జరుపుకుంటున్నట్లు సమాచారం.

నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా విత్తనాలను విక్రయిస్తే లైసెన్స్‌లను రద్దు చేస్తాం

- మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర - విత్తన దుఖానాల్లో ఆకస్మిక తనిఖీలు

పామిడి, మే 29 ప్రభాతవార్త

విత్తనాలను విక్రయించటంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని లేని పక్షంలో లైసెన్స్‌లను రద్దు చేస్తామని విత్తన దుఖానాల నిర్వాహకులను మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర హెచ్చరించారు. పామిడి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ ఎరువులు, విత్తనాలు, పురుగు మం దుల దుఖానాల్లో బుధవారం మండల వ్యవసాయ అధిరిణి లీనా వసుంధర ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. నకిలీ విత్తనాలను విక్రయించకూడదని, ఎరు వులు, విత్తనాలను ఎంఆర్‌పి ధరలకే విక్రయిస్తూ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాని తెలిపారు. ఎరువుల దుఖానాల్లో ధరల పట్టికను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఎరువులు, విత్తనాల స్టాక్ ఎంత.. ఎంతమేర విక్రయించారు.. నిలువ ఎంత ఉందన్న వివరాలను ప్రతినెల అధికారులకు తెలియజేయాలని సూచించారు. సంకల్స్ స్టోర్ నందు పత్తి విత్తనాలు ధర్మాగోల్డ్, ప్లాటీనం, గాయిత్రిగోల్డ్ రకాలు బిజి-2 స్టా క్ బుక్‌లో సక్రమంగా నమోదు చేయని కారణంగా రైతులకు సం తకాలతో కూడిన బిల్లులను వేయకపోవటంతో నిలువుద ఉత్త ర్వులను జారీ చేశామన్నారు. ఎవరైనా నాణ్య తా ప్రమాణాలు లోపించిన విత్తనాలను విక్రయిస్తే లైసెన్స్‌లను రద్దు చేస్తామని తెలి య

రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర.

జేస్తూ విత్తన శ్యాం పిల్లను టెస్టింగ్‌కు పంపించటం జరిగిందని తదనంతరం న్యాయపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతందని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర వెల్లడించారు. విత్తన దుఖానాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, మే 29 ప్రభాతవార్త ప్రతినిధజ

అనంతపురం వన్ టౌన్ పోలీ స్ స్టేషన్ పరిధిలోని సంగ మేశ్వర సర్కిల్, అశోక్ నగర్, హౌసింగ్ బోర్డు, నవోదయ కాల నీ, శారదా నగర్‌లలో కొనసాగింది. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా ఆయా కాలనీలలో ఉన్న పాత కేసుల్లోని నింధజతులు, రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియ జూన్ నెల 4వ తేదిన జరుగు తుందని, ఆ రోజునే కాకుండా ఆ తర్వాత కూడా ఎలాంటి అల్లర్లు, గొడవలు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వన్‌టౌన్ సిఐ రెడ్డప్ప, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ సింగ్, సిఐలు తిరుపతి ఉదయ్‌సింగ్, మీనా, నగర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపిఈసెట్ ఫలితాలు విడుదల

అనంతపురం సిటీ, మే 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఏపిఈసెట్ పరీక్ష ఫలితాలు గురువారం విడుదల కానున్నాయి. జేఎన్‌టియుఏ, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపిఈసెట్ 2024 పరీక్ష ఫలి తాలను గురువారం 11 గంట లకు జెఎన్‌టియుఏ ఆడిటోరియంలో విడుదల చేయనున్నట్లు జెఎన్‌టియుఏ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఏసిఏ సౌత్ జోన్ అండర్-19 క్రికెట్ టోర్నమెంట్

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

అనంతపురం క్లాక్‌టవర్,మే 29,ప్రభాతవార్త: ఏసిఏ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా బి గ్రౌండ్‌లో చిత్తూరు వర్సెస్ కడప జట్ల మధ్య మ్యాచ్‌లో టాస్ గెలచి చిత్తూరు బ్యాటింగ్ ఎంచు కుంది.చిత్తూరు 40.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పో యి 112 పరుగులు చేశా రు.అనంతరం కడప 24 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేశారు.కడప 5 వికెట్ల తెడాతో విజయం సాధించింది.ప్లేయర్ అప్ ద మ్యాచ్ అవార్డును సాయి చరణ్ రెడ్డికి ఫ్యామిలి క్లబ్ రామాంజి అందజ ేశారు. ఏసీజీలో నెల్లూరు వర్సెస్ కర్నూలు జట్ల మధ్య మ్యాచ్‌లో టాస్ గెలచి నెల్లూరు బ్యాటింగ్ ఎంచుకుంది.నెల్లూరు 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 280 పరుగులు చేశారు.కర్నూలు 50 ఓ వర్లలో 5 వికెట్లు కోల్పోయి 234 పరుగులు చేశారు.నెల్లూరు జట్టు 46 పరుగుల తేడాతో విజయం సాధిం చింది. ప్లేయర్ ఆప్ ద మ్యాచ్ అవార్డును అర్జు న్‌కు ఫ్యామిలి క్లబ్ రామాంజి అందజేశారు.పి.విజయ్ కుమార్,మాజీ ఐపిఎల్ ప్లేయర్,ఏసీఏ జూనియర్ సెలెక్షన్ కమిటీ చైర్మన్,భరత్‌రెడ్డి ఏసిఏ జూనియర్ సెలెక్టర్.వై. శివప్రసాద్, ఎం.కమలాకర్ నాయుడు మ్యాచ్‌లను విక్షించారు.

ప్లేయర్ ఆప్ ద మ్యాచ్ అవార్డులు అందిస్తున్న దృశం

సబ్సిడి విత్తన వేరుశనగ పంపిణీ

శింగనమల, మే 29 ప్రభాతవార్త

మండలానికి సబ్సిడి వేరుశనగ విత్తనం 18 క్వింటాళ్ల కె6 రకం, 100 క్వింటాళ్ల కదిరి, లేపాక్షి రకం, 100 క్వింటాళ్లు టిసిజిఎస్ 1694 రకం కలిపి మొత్ం 2వేల క్వింటాళ్ల వేరుశనగ కేటాయిం చినట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వే ష్‌కుమార్ తెలిపారు.

బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఇప్పటి వరకు అందులో 2066 మంది రైతులకు 1797.30 క్వింటాళ్ల కె6 రకం వేరుశనగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. వేలిముద్ర వేసిన ప్రతి రైతుకు విత్తన వేరుశన క్కాయలు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

ఏఓ అన్వేష్‌కుమార్

చంద్రబాబునాయుడును కలిసి పయ్యావుల కేశవ్

- హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చ

చంద్రబాబునాయుడును కలిసిన పయ్యావుల కేశవ్

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును తెలుగుదేశం పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ కలిసారు.

వారం రోజులపాటు విదేశీ పర్యటనను ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన చంద్రబాబును హైదరాబాద్‌లో బుధవారం మార్యదపూర్వకంగా కలిసిన పయ్యావుల కేశవ్ జూన్ 4న జరిగే కౌంటింగ్ తదితర అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చోటు

యం.వెంకట సుబ్బయ్య

యు.మహ్మద్ రఫిక్

సత్య ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్-1938 రాష్ట్ర శాఖ జజనరల్ కౌన్సిల్ సమావేశం బుధవారం కృష్ణ జిల్లాలోని గుడివాడలో జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా శాఖ పక్షాన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన రాష్ట్ర శాఖ నూతన రాష్ట్ర కమిటీ ఎన్ని కలో జిల్లా నుంచి నిరంతరం ఉపాధ్యాయ సమస్యల సాధనకు కృషి చేయ డంతోపాటు, సంఘ నిర్మాణానికి ఎనలేని కృషి చేసిన ఎం.వెంకట సుబ్బయ్య, యువ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, మహ్మద్ రఫిక్ రాష్ట్ర కార్యదర్శిగా, ఐపీయూ కమిటీ సభ్యులుగా కెహెచ్‌వి.సత్యప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరి ఎన్నికపట్ల అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రామానాయక్, శ్రీనివాస్‌నాయక్, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కులశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు జిల్లా పక్షాన హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు సాంబ శివారెడ్డి

మృతుని కుటుంబ సభ్యులతో మాట్లా డుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మే 29 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం జంగమరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వైఎస్ ఆర్‌సిపి నాయకులు లక్ష్మినారా యణరెడ్డి(56) గత కొద్దిరోజుల క్రితం బోరు విషయంలో రైతుల మ ధ్య జరిగిన ఘర్షణలో మృతి చెందిన విషయం తెలిసిందే.

బుధవారం మృతుని కుటుంబా న్ని వైకాపా నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పరామ ర్శించారు. లక్ష్మినారాయణరెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు.

అభయాంజినేయస్వామి 21వ వార్షికోత్సవం

హనుమాన్ జన్మదినోత్సవాన్ని జయప్రదం చేయండి

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సోమలదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజినేయస్వామి జన్మదినోత్స వం, 21వ వార్షిక దినోత్స వం జయప్రదం చేయాలని ఆలయ ట్రస్ట్ చైర్మన్ ప్రమోద్‌స్వామి, వెంకటేశ్వర ప్రసాద్, మురళీ ఆపస్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, ఎర్రి స్వామి, హర్షవర్ధన్, భక్తులను కోరుతున్నారు. ఈ నెల 30వ తేది నుంచి 1వ తేది వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. చివరి రోజు స్వామివారి ఊరేగింపు వీధులలో అశేష భక్తజనులతో జరుగుతుంది. కావున భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ప్రార్థన నిర్వహించారు.